జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
శనివారం | 26 | ఏప్రిల్ | 2025 ◆ పేజీలు : 6



## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

- కేసుల పురోగతి, రికార్డుల పరిశీలన
- వేసవిలో దొంగతనాలను అరకట్టేందుకు పలు సూచనలు



**ఇల్లెందు, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి:** ఇల్లందు పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా స్టేషన్ లో కేసులో పురోగతి రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణను కలియ తిరుగుతూ సీజ్ చేసిన వాహనాల వివరాలను డిఎస్పి చంద్రబాను, సిఐ బత్తుల సత్యనారాయణ లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్పి రోహిత్ రాజ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఇల్లెందు పోలీస్ స్టేషన్ ను

# బంతి.. బంతికీ... పందెం



2 లో..



- ఐపీఎల్ వేళ జోరుగా దందా
- ఆన్లైన్ లోనే లావాదేవీలు
- ఈజీ మనీ కోసం ఆరాటం
- రూ. లక్షల్లో నష్టపోతున్న యువత
- పోలీసులు అవగాహన కల్పిస్తున్నా ఆగని బెట్టింగ్లు
- సాయంత్రం కాగానే టీవీలకు అతుక్కుపోతున్న యువత

**ఐపీఎల్ వేళ బెట్టింగ్ జోరుగా సాగుతోంది. సాయంత్రం అయ్యిందంటే యువత టీవీలకు అతుక్కుపోతున్నారు. ఫలానా క్రికెటర్ సెంచరీ చేస్తాడని, ఫలానా జట్టు గెలుస్తుందని బెట్టింగ్లు కడుతూ లక్షల రూపాయల్లో నష్టపోతున్నారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా బెట్టింగ్ దందా మాత్రం ఆగడం లేదు. ఈజీ మనీ కోసం యువత ఈ ఊబిలోకి దిగుతున్నారు.**

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి



## వృధాగా పోతున్న నీరు

- అధికారుల నిర్లక్ష్య వైఖరి!
- ప్రధాన రహదారిలో ఇలా ఉంటే వీధులలో ఎలా ఉండాలి..!
- ఉన్నతాధికారులు చొరవ చూపాలని ప్రజల డిమాండ్

**పాల్వంచ, ఏప్రిల్ 25,ప్రజాజ్యోతి :** పాల్వంచ అల్లూరి సెంటర్ నందు కేటీపీఎస్, కిన్నెరసాని, పాండు రంగాపురం పోయేటటువంటి ప్రధాన చౌరస్తాలో నీళ్లు లీక్ అవుతూ రోడ్డు మీద ఆగడం వలన రోడ్లు మరమ్మత్తులకు గురవు తున్నాయని ప్రజలు ఆరో పిస్తున్నారు. ఉన్నత అధికారులు నిత్యం తిరుగుతున్నటువంటి ఈ ప్రధాన కూడలిలో ఇటువంటి దృశ్యాలు కంటికి కనిపించవా అని ప్రజానీకం ప్రశ్నిస్తున్నారు. కిన్నెరసాని నుంచి వచ్చేటువంటి పైప్ లైన్ లీకై రహదారిలో ఆగడం వలన గుంటలు ఏర్పడి ద్విచక్ర వాహనాలు ప్రమాదాల భారీనా పడుతున్నాయని

మిగతా 2 లో...

## టిఆర్ఎస్ రజతోత్సవ సభ సౌకర్యాలను పరిశీలించిన.. వనమా రాఘవ మిత్రబృందం



**కొత్తగూడెం, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** ఈనెల 27న బిఆర్ఎస్ పార్టీ వరంగల్లో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రజతోత్సవ మహాసభ విజయాన్ని ఆకాంక్షిస్తూ శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రాంతానికి చెందిన టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవ నేతృత్వంలో ఆయన మిత్రబృందం జరగబోయే సభ పరిశీలనకు వెళ్లారు. ఈ సందర్భంగా నాయకులు వనమా రాఘవ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ 27వ తారీఖున జరగబోయే మహాసభను విజయవంతం చేయాలని సభకు వేలాదిమంది హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వరంగల్లో రూట్ మ్యాప్ ను పరిశీలించారు. కొత్తగూడెం ప్రజలు ఇబ్బంది పడొద్దు అని ఎండలు ఎక్కువగా ఉన్న సందర్భంగా మంచినీటి సౌకర్యం ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని ముందుగానే రూట్ మ్యాప్ పరిశీలించడం జరిగిందనీ అన్నారు .తెలంగాణ ఔన్నత్యాన్ని చాటుతూ కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నుంచి టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎండా కాలంలో తల్లిదండ్రులు పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** తల్లిదండ్రులకు విజ్ఞప్తి ... ఇక పాఠశాలకు సెలవు పిల్లల పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలి.. ప్రమాదాల నుండి కాపాడు కోవలసిన సమయం ఇది.. చెరువులలో, బావులలో,ఈతలకు పిల్లలకు పంపించకండి. స్నేహితులతో కలిసి దూర ప్రాంతాలకు వెళ్లనివ్వకండి. మొబైల్ ఫోన్, సైకిల్ కు వీలైనంతగా దూరంగా ,ఇంట్లోనే ఉంచుకుంటూ, సాంప్రదాయ అనుగుణంగా విలువల గురించి మంచి జ్ఞానాన్ని అందించి, మంచి విషయాలు తెలియజేయాలి. వారికి ఇష్టమైన ఆటలు,పాటలు, నేర్పించండీ,ఎండలు మండిపోతున్నాయి. ప్రమాదం జరిగాక బాధపడడం కంటే ముందే జాగ్రత్త పడి పిల్లలతో ఎక్కువ సమయం సంతోషంగా ఉండడం మంచిది.

## పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





(మొదటి పేజీ తరువాయి...)

ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందని, స్టేషన్ లో నమోదైన కేసుల పురోగతి, రౌడీ షీటర్ల ప్రస్తుత కదలికల వివరాలను తెలుసుకున్నట్లు తెలిపారు. తెలంగాణ పోలీస్ టెక్నాలజీ పరంగా ముందుందని, క్షేత్రస్థాయిలో తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని సూచించినట్లు పేర్కొన్నారు. డయల్ 100, బ్లూ కోర్ట్, పెట్రోలింగ్ విభాగాల సిబ్బంది పనితీరును పర్యవేక్షించినట్లు తెలిపారు. వేసవిలో అప్రమత్తంగా ఉండాలని దొంగతనాలను అరికట్టేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలు, సూచనలను చేయడం జరిగిందన్నారు. ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి దొంగతనాలకు తావివ్వకుండా ఊర్లకు వెళ్లే వారు పోలీసులకు ముందస్తు సమాచారం ఇస్తే ఆ ప్రాంతాలలో గస్తీ పెంచడం జరుగుతుందని తెలిపారు. పట్టణం, గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల సత్య నారాయణ, ఎస్ఐలు సూర్య, శ్రీనివాస్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## వృధాగా పోతున్న నీరు



(మొదటి పేజీ తరువాయి...)

ప్రజలు ఆరోపిస్తున్నారు.మూడు కూడళ్లు కలిసిన ఈ రోడ్లో నీళ్ల ఆగితే చాలా ప్రమాదకరమని ప్రజలు తెలుపుతున్నారు.ఈ రహదారిలో యాష్ ట్యాంకర్లు కూడా తిరుగుతాయని వాటి వల్ల కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని ప్రజలు తెలుపుతున్నారు. అధికారులకు పదే పదే తెలిపిన పట్టించుకోకపోవడం పై అధికారులు ఇంత నిర్లక్ష్య వైఖరి చూపడం ఏంటి అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధులు గాని, ఉన్నత అధికారులకు ఈ దృశ్యాలు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తున్న వీటిపై మీరు చర్యలు ఎందుకు తీసుకోవట్లేదు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ప్రజల ఇబ్బందులను తీర్చేందుకే అధికారాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది కానీ, ప్రభుత్వ అధికారులు ఇలాంటి సమస్యలను ఎందుకు తీర్చడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపించి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని,అలాగే కిన్నెరసాని పైప్ లైన్ లీకేజీ ను మరమ్మత్తులను చేపించి మునుముందు ఇలా జరగకుండా చూసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే కాలుష్యం బారిన పడి అనేక రోగాలను తెచ్చుకుంటున్న మాకు ఈ లీకేజ్ వల్ల నీళ్లు ఆగితే అర్థం కాని రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాన రహదారిలో ఇలా ఉంటే బజార్లలో, వీధులలో లీకైన వాటి పరిస్థితి ఏమిటని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏది ఏమైనా త్వరితగతిన పైప్ లీకేజిని చూసి మరమ్మత్తులు చేయాలని తెలిపారు.

# బంతి.. బంతికీ.. పందెం



- ఐపీఎల్ వేళ జోరుగా దందా
- ఆన్లైన్ లోనే లావాదేవీలు
- ఈజీ మనీ కోసం ఆరాటం
- రూ. లక్షల్లో నష్టపోతున్న యువత
- పోలీసులు అవగాహన కల్పిస్తున్నా ఆగని బెట్టింగ్లు
- సాయంత్రం కాగానే టీవీలకు అతుక్కుపోతున్న యువత




**ఐపీఎల్ వేళ బెట్టింగ్ జోరుగా సాగుతోంది. సాయంత్రం అయ్యిదంటే యువత టీవీలకు అతుక్కుపోతున్నారు. ఫలానా క్రికెటర్ సెంచరీ చేస్తాడని, ఫలానా జట్టు గెలుస్తుందని బెట్టింగ్లు కడుతూ లక్షల రూపాయల్లో నష్టపోతున్నారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నా బెట్టింగ్ దందా మాత్రం ఆగడం లేదు. ఈజీ మనీ కోసం యువత ఈ ఊబిలోకి దిగుతున్నారు.**

◆ భద్రాచలం, ప్రజాజ్యోతి

### అంతా ఆన్లైన్లోనే...

క్రికెట్ బెట్టింగ్ అంత ఆన్లైన్ లోనే కొన సాగుతున్నాయి. పలు యాప్ లు ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్లు నిర్వహిస్తున్నాయి. ముందుగా ఆయా యాప్లలో తమ వివరాలు పొందు పరుస్తూ రిజిస్ట్రేషన్ చేసుకుంటే.. బెట్టింగ్ ఆసక్తి ఉన్నవారిని ఎంపికచేసి ఐడీ, పాస్వర్డ్ క్రియేట్ చేస్తాయి. ఆ తరువాత బెట్టింగ్లకు అనుమతి నిస్తున్నాయి. బంతి బంతికీ, సిక్స్ ఫోర్ లకు కూడా బెట్టింగ్ నడుస్తున్నది. ఈజీ మనీకి ఆశపడి యువత, విద్యార్థులు బెట్టింగ్లలకు అలవాటుపడి అప్పుల పాలవుతున్నారు. చేతిలో ఉన్న డబ్బును పోగొట్టుకున్న తర్వాత..డబ్బు తిరిగి రాబట్టుకోవాలనే ఆత్రతతో మళ్లీ బెట్టింగ్లకు పాల్పడుతున్నారు. చివరకు లక్షల రూపాయల్లో నష్టపోయి అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. అనంతరం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు .

### హెచ్చరిస్తున్నా ఉపయోగం లేదు...

బెట్టింగ్లపై పోలీసులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నప్పటికీ యువత మేల్కోవడం లేదు. బెట్టింగ్ యాప్లపై, వాటిని ప్రమోట్ చేస్తున్నవారిపై ఓవైపు పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. బెట్టింగ్లకు పాల్పడిప్రాణాల మీదకు తెచ్చుకోవద్దంటూ మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అయినా యువత ఆన్లైన్లో క్రికెట్ బెట్టింగ్లకు పాల్పడుతున్నారు.

### ఆశ పడితే మొదటికే మోసపోతారు..

- -రోహిత్ రాజ్ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ

ఈజీ మనీ కోసం ఆశపడతే మోసపోతారు. సులువైన సంపాదన కోసం సైబర్ నేరగాళ్లు విసిరే వలలో యువత చిక్కుకోవద్దు. ఆన్లైన్ బెట్టింగ్లపై, సైబర్ నేరాలపై జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నాం.



ఇందులో డబ్బులు పోగొట్టుకున్నవారే కానీ..సంపాదించనవారు లేరని తెలిసీ ఊబిలోకి దిగుతున్నారు.

## ఇల్లందు నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

**ఇల్లందు, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** ఇల్లందు ఎస్ఐ 2 గా పి. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. 2014 ఎస్ఐ బ్యాచ్ కు చెందిన శ్రీనివాస్ రెడ్డి మట్టేవాడ, కేసముద్రం, గార్ల పోలీస్ స్టేషన్ లలో విధులు నిర్వహించి, విఆర్ విభాగం నుంచి ఇల్లందు ఎస్ఐ 2గా రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉన్నతాధికారుల సూచనల మేరకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం ఇల్లందు డిఎస్పి ఎన్. చంద్రభాను, సీఐ బత్తుల సత్యనారాయణ లను కలిశారు.



## ఉగ్రవాదుల దాడులను ప్రతి ఒక్కరు ఖండించాలి

**ఇల్లందు టౌన్, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిని ప్రతి ఒక్కరూ ఖండించాలని కొరగుట్ట, బ్లాక్ డైమండ్ స్టేడియం వాకర్స్ కోరారు. శుక్రవారం పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి మౌనం పాటించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పహల్గామ్ లో జరిగిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరగుట్ట, బ్లాక్ డైమండ్ స్టేడియం వాకర్స్ పాల్గొన్నారు.



# సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ గా బండారు శరత్ బాబు

- **27 మందితో నూతన కమిటీ ఎన్నిక**

**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ గా బండారు శరత్ బాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రెండు రోజులపాటు స్థానిక చంద్రావు భవనంలో గోపాలకృష్ణ నగర్ లో జరిగిన సిఐటియు 11వ మహాసభలో 27 మందితో నూతన పట్టణ కమిటీని ఎన్నుకోగా కన్వీనర్ గా బండారు శరత్ బాబును ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విద్యార్థి యువజన సంఘాలలో సుదీర్ఘకాలం పట్టణ డివిజన్ జిల్లా స్థాయిలలో పనిచేసిన శరత్ బాబు నీ సిఐటియు



11వ మహాసభలో సిఐటియు పట్టణ కమిటీ సభ్యులుగా ఎంపీ నర్సారెడ్డి, ఎర్రంశెట్టి వెంకటరామారావు, పారెల్లి సంతోష్ కుమార్, కొలగాని రమేష్, అంబోజి రత్నం, నకిరేకంటి నాగరాజు, అజయ్ కుమార్, సంద్ర భూపేంద్ర, అప్పారి రాములను కోర్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోగా పట్టణ కన్వీనర్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండారు శరత్ బాబు మాట్లాడుతూ దేశంలో మోడీ అధికారం చేపట్టిన నాటినుండి ఒక్కొక్కటిగా కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ కార్మిక హక్కులను కాలరాస్తున్నారని అన్నారు. కార్మికుల హక్కుల చట్టాల స్థానంలో కోడ్ లను తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో కేంద్రం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల ఐక్యం చేసి ఉద్యమిస్తామని అన్నారు. సంఘటిత అసంఘటిత కార్మికులను ఐక్యం చేసి పాలకుల విధానాలను ఎండకడతామని స్పష్టం చేశారు. కార్మిక సంఘాలను ఐక్యం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు ఉద్యమిస్తుందని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ స్కీం వర్కర్లకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునేంతవరకు దశలవారి ఉద్యమాలు చేస్తామని అని సందర్భంగా స్పష్టం చేశారు. భద్రాచలంలో ఇసుక ర్యాంపు లేకపోవడంతో భవన నిర్మాణ కార్మికులు పనులు దొరకక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడుతుందని వెంటనే భద్రాచలం కేంద్రంగా ఇసుక ర్యాంపు నీ ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మహాసభలో జిల్లా అధ్యక్షులు కొలగని బ్రహ్మాచారి, నాయకులు గడ్డం స్వామి తో పాటు 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు .

## బీఆర్ఎస్ వరంగల్ రజతోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలన



**భద్రాచలం, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** ఈనెల 27న వరంగల్ ఎల్కతుర్తిలో జరగనున్న బీఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ ఏర్పాట్లను భద్రాచలం నియోజకవర్గ నాయకులు మానే రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్లు శుక్రవారం పరిశీలించారు. కార్యకర్తలకు అవసరమైన సదుపాయాలు, వారి పార్కింగ్ సౌకర్యాలను అక్కడకు వెళ్లి నాయకులు పరిశీలించారు. భద్రాచలం నియోజకవర్గం నుంచి వెళ్లిన కార్యకర్తలు, నాయకులకు కారుపార్కింగ్, ఇతర సదుపాయాలు ఎలా చేయాలనే దానిపై అక్కడ ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం, దుమ్ముగూడెం మండల కన్వీనర్లు, కో-కన్వీనర్లు ఆకోజు సునీల్ కుమార్, రేపాక పూర్ణచందర్రావు, కణితి రాముడు, ఎండీ.జానీపాషా, భద్రాచలం నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచ మలేరియా దినోత్సవం




**ఇల్లెందు, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి:** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలలో ర్యాలీ నిర్వహించారు. డా. మురళీకృష్ణ మాట్లాడుతూ దోమల నివారణతోనే మలేరియా వ్యాధిని అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఇళ్లలో దోమ తెరలు, కిటికీలకు జాలీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఖాళీ సీసాలను నీటి ట్యాంకు లలో దోమలు గుడ్లు పెట్టకుండా మూతలను వినియోగించాలన్నారు. ఇంటి ఆవరణలో నీటి గుంతలు, మురుగు కాలువలను శుభ్రంగా ఉండేలా జాగ్రత్త వహించాలని తెలిపారు. దోమల వ్యాప్తిని అరికట్టేందుకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ ఇంచార్జ్ రాజేష్, ల్యాబ్ టెక్నీషియన్లు తిరుమలరావు, శంకర్, ఫార్మసిస్ట్ సుధా, ఏఎన్ యం, ఆశా లు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ



**భద్రాచలం కల్చరల్ , ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శుక్రవారం అంతరాలయంలోని మూలవరులకు బెంగుళూరు భక్తులు రూ.5కోట్లతో తయారుచేయించి సమర్పించిన సర్వాంగ స్వర్ణ కవచాలను అర్చకులు ధరింపచేశారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు జరిపారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

## ఉగ్రవాదులను ఉరితీయాల్సిందే జమా మస్జిద్ కమిటీ



**పాల్వంచ,ఏప్రిల్ 25,ప్రజా జ్యోతి:** పాల్వంచ జమా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు పహెల్గాం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మస్జిద్ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మనిషిని చంపమని ఏ ధర్మమూ చెప్పదని అలా కాదని మనుషుల్ని ఎవరైతే హతమారుస్తారో వారు ఇస్లాం ధర్మ వ్యతిరేకులని వారిని అల్లా క్షమించడని అమాయకమైన ప్రజలపై దాడి చేసి హతమార్చిన ఉగ్రవాదులను ముమ్మాటికి బహిరంగంగా ఉరి తీయాల్సిందేనని అన్నారు.ఈ కార్యక్రమంలో జమా మస్జిద్ కమిటీ అధ్యక్షులు ఫయాజుల్ హస్సన్, కార్యదర్శి ఇబ్రహీం ఖురేషి,ఖాజా అహ్మద్,అక్బర్, మస్తాన్ ఖురేషి,ఫక్రుద్దీన్,రహీమ్, ఫారూఖ్ ,హన్ను ,మత గురువులు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పహాల్గాం మృతులకు భద్రాద్రి ఆలయ వైదిక, పరిపాలన సిబ్బంది సంతాపం

**భద్రాచలం కల్చరల్ , ఏప్రిల్ 25,ప్రజాజ్యోతి :** కాశ్మీర్లోని పెహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు హతమార్చడం పట్ల మృతుల కుటుంబాలకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పరిపాలన, వైదిక సిబ్బంది శుక్రవారం సంతాపం వ్యక్తం చేశారు. పెహల్గాంలో మృతిచెందిన వారి కుటుంబాలకు ఆత్మశాంతి కలగాలని, ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వైదిక సిబ్బంది, ఆలయ




ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## టెర్రరిస్ట్ లను కఠినంగా శిక్షించాలి




**ఇల్లందు, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి:** జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రవాదుల దాడిలో టెర్రరిస్ట్ లను కఠినంగా శిక్షించాలని ముస్లిం సోదరులు, కాంగ్రెస్, బిఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీల ముస్లిం నేతలు, పట్టణ హిందూ, క్రైస్తవ మత పెద్దలు కోరారు. శుక్రవారం జమ్మూ కాశ్మీర్ పహల్గాంలో జరిగినటువంటి ఉగ్రవాదుల దాడిలో మరణించిన అమరవీరులకు సంతాపాన్ని తెలియజేస్తూ ఆమ్ బజార్ లోని జామే మసీద్ నుండి జగదాంబ సెంటర్, పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో హిందూ ముస్లిం అంటూ తేడా లేకుండా ఎన్నో దశాబ్దాల నుండి కలిసిమెలిసి ఉంటున్న క్రమంలో ఇలాంటి దాడి చేయడం ఏమిటని అన్నారు. ఎన్నటికీ, ఎప్పటికీ హిందూ ముస్లింల ఐక్యతను వేరు చేయడం ఎవరి తరం కాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో హిందూ, ముస్లిం, క్రైస్తవ మత పెద్దలు, కాంగ్రెస్, బీఆర్ఎస్, సిపిఐ, సిపిఎం పార్టీల ముస్లిం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఏఐటీయూసీ కృషి

- **జనరల్ అసిస్టెంట్ గా సింగరేణి జనరల్ మజ్దూర్లు**

**ఇల్లందు, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** సింగరేణిలో ఏఐటీయుసీ కృషి ఫలిం చిందని, సింగరేణి జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్ గా గుర్తించడం జరిగిందని ఏఐటీ



యుసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె. సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విఠల్ రావు భవన్ లో ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్ ఇల్లందు బ్రాంచ్ కార్యవర్గ సభ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణిలో కార్మికుల డిజిగ్నేషన్ మార్పును అమలు జరుపుతూ సింగరేణి యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసినట్టు తెలిపారు. ఇటీవల జరిగిన జాతీయ స్థాయి వేజ్ బోర్డు ఒప్పందంలో ఈ పేరు మార్పునకు సంబంధించి తీసుకున్న నిర్ణయాన్ని సింగరేణి సంస్థ సి అండ్ యండి ఎన్. బలరామ్ తక్షణమే అమలు జరపాలని ఆదేశించడంతో ఈ మేరకు సర్క్యులర్ జారీ చేయడం జరిగిందన్నారు. సింగరేణిలోని 14 వేల మంది జనరల్ మజ్దూర్లతో పాటు కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడని, కూలి అని అర్థమన్నారు. సింగరేణి సంస్థలోనే కాక కోల్ ఇండియాలో కూడా ఈ కింది స్థాయి ఉద్యోగులను ఇదే పేరుతో పిలుస్తున్నట్లు తెలిపారు. గతంలో కేవలం నిరక్షరాస్యులు మాత్రమే జనరల్ జనరల్ మజ్దూర్లు పనిచేస్తుండేవారని, నేడు కారుణ్య నియామకాల్లో ఉన్నత చదువులు చదివిన వారు కూడా తొలుత బదిలీ వర్కర్లుగా ఎంపికై ఏడాది తర్వాత జనరల్ మజ్దూర్లుగా గుర్తించబడుతున్నారని పేర్కొన్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రక్రియలో జనరల్ మజ్దూర్లు కూడా కీలకంగా ఉండడం వల్ల సముచిత గౌరవం ఇవ్వాలన్న ఉద్దేశంతో జనరల్ మజ్దూర్ అనే పేరును తొలగించి జనరల్ అసిస్టెంట్ గా మార్పు చేశారన్నారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, కార్యవర్గ సభ్యులు మంచాల వెంకటేశ్వర్లు, బొల్లేద్దుల శ్రీనివాస్, గుగులోత్ కృష్ణ, దాట్ల వేంకటేశ్వర్లు, పి యుగేందర్, బానోత్ బాలాజీ, నూనె శ్రీనివాస్, టి. వెంకటేశ్వరరావు, చాంద్ పాష, ఎస్. రవి తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం సీఐగా నాగరాజు బాధ్యతల స్వీకరణ

**భద్రాచలం, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** భద్రాచలం పట్టణ సీఐగా మడిపల్లి నాగరాజు శుక్రవారం నూతనంగా పదవీబాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సీఐ రమేష్ ఏసీబీ దాడిలో పట్టుపడటంతో ఆయన స్థానంలో నాగరాజును నియమించగా ఆయన పదవీబాధ్యతలు చేపట్టారు.



# పరాన్నజీవిని అంతం చేద్దాం

- మలేరియా నిర్మూలనే మన అందరి లక్ష్యం
- ఈ ప్రాణాంతక వ్యాధిపై అవగాహన అవసరం... డా. రాందాస్
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వినాయకపురం




**అశ్వారావుపేట,ఏప్రిల్25, ప్రజాజ్యోతి:** మలేరియా నిర్మూలన లక్ష్యంగా పనిచేయాలని, పరాన్నజీవిని అంతమొందించేందుకు ప్రజలకు అవగాహన కల్పించాలని వినాయకపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాందాస్ అన్నారు. శుక్ర వారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా డా.రాందాస్ ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నుండి వినాయకపురం మధ్య కూడలి వరకు ర్యాలీగా వెళ్లి మానవహారం నిర్వహించారు . డాక్టర్ రాం దాస్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం ఏప్రిల్ 25వ తేదీన మలేరియా దినోత్సవంగా జరుపుకుంటున్నామని, మలేరియా మీద అందరికీ అవగాహన కల్పించడం కోసం, ఈ వ్యాధిని తరిమేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలుపై అందరూ తెలుసుకోవడం కోసం మలేరియా దినోత్సవాన్ని జరుపుతున్నారన్నారు. ప్లాస్మోడియం అనే పరాన్నజీవి వల్ల మలేరియా వ్యాపిస్తుందని, ఆడ ఎనాఫిలిస్ దోమకాటు కారణంగా ఇది వస్తుందన్నారు. అందుకే ఇంటి చుట్టుపక్కల, పనిచేసే స్థలాలని శుభ్రంగా ఉంచుకుని దోమలు ఉండకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపీఎంవో మోహన్,సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వరరావు, హెచ్ వి దుర్గమ్మ, హెచ్ఈ బేబీ, ఎమ్టిఎస్ విజయరెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఏమ్ఎల్ హెచ్ పిలు, ఎల్ టీలు, ఆశాకార్యకర్తలు, పాల్గొన్నారు.

# మేడే లోపు జీతాలు పెంచాలి

- సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు నాయకులు డి వీరన్న, భూక్య రమేష్





**కొత్తగూడెం, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి :** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని కోలిండియా జీతాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి పని ప్రాంతాల వద్ద శుక్రవారం విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం నాయకులు డి వీరన్న, భూక్య రమేష్ మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి జీతాల పెంపుదల కోసం దశల వారి పోరాటాలు చేస్తున్నామని జీతాల పెంపుదల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచుతామని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిన సంగతిని మరిచారని ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులు జీతాలు పెంచే విధంగా మేడే సందర్భంగా ప్రభుత్వం సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. మేడేలోపు జీతాలు పెంచకపోతే తదనంతరం అన్ని యూనియన్ల తో కలుపుకొని పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం గుగులోతు సక్రం, నాయకులు భాస్కర్, రాజేష్, సంజీవ్, పద్మ, బన్ను తదితరులు పాల్గొన్నారు.

# ట్రైబల్స్ హక్కుల కోసం పోరాడుదాం

- కార్పోరేట్, పాలక శక్తుల దాడులను తిప్పికొడదాం
- ఏఐటీఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం




**భద్రాచలం టౌన్, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** అఖిలభారత ట్రైబల్ ఫోరం ఆధ్వర్యంలో అభ్యుదయ గిరిజన సంఘం భవన్ లో ఏఐటీఎఫ్ కన్వీనర్ మోకాళ్ళ రమేష్ అధ్యక్షత జిల్లా స్థాయి సదస్సు నిర్వహించారు.ముందుగా బ్రిడ్జి సెంటర్ నుండి గిరిజన భవన్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సదస్సు లో ముఖ్య అతిథి గా పాల్గొన్న ఏ ఐ టీ ఎఫ్ జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం మాట్లాడుతూ రాజ్యాంగంలో, చట్టాలలో గిరిజనులకు ఉన్న హక్కుల అమలు కోసం మరిన్ని హక్కులు, సౌకర్యాలను సాధించుటకు ట్రైబల్స్ అందరినీ ఐక్యం చేసి వాటి అమలు చేయించుటకు ఏ ఐ ఫ్ టీఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. గిరిజన సమూహాల మధ్య ఉన్న తేడాలు, విభేదాలను మిత్ర వైరుధ్యంగానే భావిస్తున్నాం అని, హిందుత్వ వాదులు, కార్పొరేట్ కంపెనీ యజమానులతో కుమ్మక్కయి అడవిలోని ఖనిజాల తో పాటు ఇతర సంపదలను దోచుకుపోతునరని, ఎదురు తిరిగితే కగార్ పేరుతో ఆడ, మగ తేడా లేకుండా ఊచకోతలకు గురవుతున్నారని, ఈ దుర్మార్గాలను నిలవరించాలి అంటే ట్రైబల్స్ అందరూ ఐక్యమై గిరిజన ఉద్యమాలను నిర్మించాలని అందకు ఏ ఐ టీ ఎఫ్ బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. 2022 అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని బీజేపీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు చేసిన చట్టాలను రద్దు పరచి-కార్పొరేటర్లకు దోచిపెట్టడమే బీజేపీ కర్తవ్యం గా ఎంచుకున్నదని, 2022 నియమాలను రద్దు చేయకపోతే బీజేపీ తగిన మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొన్ని తెగలను ఓట్ల కోసం యస్ టీ జాబితాలో చేర్చారని వారిని ఈ జాబితాల నుండి తొలగించాలని తెలిపారు. గిరిజన తెగల మధ్య ఉన్న మిత్ర వైరుధ్యాలను పరిష్కరించుకుంటూనే, గిరిజన తెగలకు శత్రువులైన కార్పొరేట్ కంపెనీలకు వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. గోదావరి బ్రిడ్జ అయ్యప్ప టెంపుల్, బస్టాండు, అంబేద్కర్ సెంటర్ మీదుగా గిరిజన సంఘం భవనం వరకు ప్రదర్శన నిర్వహించారు. రాష్ట్ర నాయకులు చింత ఉదయ్,చింత రజిత,జిల్లా నాయకులు కుంజ భూద్ర, సున్నం భూలక్ష్మి, పెంటన్న ఈసం కృష్ణ, చంద్రకళ, కొట్టెం రాధ, సురేష్ నాయకత్వం వహించారు. గిరిజన సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముర్ర వీరభద్రం, ఏ ఐ టీ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ సుర్ణపాక నాగేశ్వరరావు, గిరిజన ఉపాధ్యాయుడు వేట్ల శాంతన్ కుమార్ రెడ్డి, రాష్ట్ర నాయకుడు మోకాళ్ళ మురలీకృష్ణ, ఈసం కృష్ణ, జిల్లా నాయకులు బుర్రా తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదంపై సిపిఐ ఉవ్వెత్తున నిరసన

- దేశ పౌరులపై హత్యాకాండ పిరికిపంద చర్య
- ఉగ్రవాదాన్ని అంతం చేసే చర్యలు చేపట్టాలి
- టెర్రరిస్టు దాడికి కేంద్రమే బాధ్యత వహించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం




**కొత్తగూడెం , ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** జమ్మూ-కాశ్మీర్ పహల్గామ్ పర్యాటక ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' నుంచి బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద ఉగ్రదాడిని కండిస్తూ మానవాహారం నిర్మించి నినాదాలు చేశారు, మృతులకు శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ ఉగ్రవాదులు దేశపౌరులపై జరిగిపిన జరిపిన దాడి, హత్యాకాండ పిరికిపంద చర్యని, ఈ చర్యను భారత పౌరసమాజం సహించబోదన్నారు. ఉగ్రవాదానికి మతం ఉండదని, పహల్గమ్లో హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా చంపేశారని, అత్యంత ఘోరమైన మరణహోమాన్ని కూడా రాజకీయ లబ్ది కోసం వాడుకోవాలని చూసే దుర్మార్గుల పన్నాగాలను ప్రతి ఒక్కరు ఖండించాలన్నారు. వారం రోజుల క్రితమే పాకిస్థాన్ సైన్యాధికారు, ఉగ్రవాద కమాండర్ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నప్పటికీ వాటిని పసిగట్టడంలో కేంద్ర బలగాలు, ప్రభుత్వం ఎందుకు ఫైఫల్యం చెందారో దేశ ప్రజలకు బిజెపి ప్రభుత్వం సమాధానం చెప్పాలని, ఇంటిలిజెన్స్ సంస్థ దాడుల విషయాన్ని ముందే కేంద్రానికి , ఈ దాడికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కేంద్రప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, కె సారయ్య, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, పట్టణ పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, గొనె మని, మాతంగి లింగయ్య, నూనావత్ గోవిందు, ఖయూమ్, జాకబ్, గుత్తుల శ్రీనివాస్, దాట్ల శ్రావణ్, రాంజీ, గొనె సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీత దాటితే చర్యలు తప్పవు...

- ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందే : సిఐ శివప్రసాద్
- మాదకద్రవ్యాలు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక నిఘా
- సరైన పత్రాలు లేని వాహనాలు సీజ్ చేస్తాం
- అసాంఘిక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు




**కొత్తగూడెం క్రైమ్, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** మాదకద్రవ్యాల రవాణా, నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడే లక్ష్యంగా పోలీసులు ముమ్మర తనిఖీలను చేపడుతున్నారు. నిఘా నేత్రాల కళ్ళుగప్పి జిల్లాలోకి ప్రవేశిస్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. గంజాయి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పోలీసులు చేపడుతున్న వాహన తనిఖీలు సత్ఫలితాలనిస్తూన్నాయి. చత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి అక్రమ గంజాయి జిల్లాలోకి ప్రవేశిస్తుండడం, పోలీసులు నిఘా ఏర్పాటు చేయడం, నిత్యం వాహన తనిఖీలు నిర్వహిస్తూడడంతో క్వింటాళ్ల కొద్ది గంజాయి పట్టుబడుతుంది. మరోపక్క నక్సల్స్ ప్రభావిత ప్రాంతం కావడంతో అనుమానాస్పద వ్యక్తుల పై కూడా గట్టి నిఘా ఏర్పాటు చేశారు.

## గంజాయి అక్రమ రవాణాని అడ్డుకుంటాం : జిల్లా పోలీసులు

జిల్లా పోలీస్ బాస్ అదేశాల మేరకు జిల్లా లోకి ప్రవేశించే ప్రతివాహనంపై గట్టి నిఘా ఏర్పాటు చేశామని, మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ని అడ్డుకుంటామని, ట్రాఫిక్ నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు చేపడతామని సిఐ శివప్రసాద్ పేర్కొన్నారు. ప్రతి వాహనదారుడు సరైన పత్రాలు లేకుండా ప్రయానిస్తే వాహనాలను సీజ్ చేసి సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ కు వస్తున్న మాదక ద్రవ్యాలు లను అరికట్టేందుకు అన్నిరకాల చర్యలు చేపడుతున్నామని అన్నారు. వహనదారుడు హెల్మెట్ ధరించాలని, రహదారి నియమాలను తప్పక పాటించాలని అన్నారు. అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా విధి నిర్వహణలో పోలీసులు చేస్తున్న కృషిని పలువురు అభినందిస్తున్నారు.

# ఉగ్రవాదాన్ని తుద ముట్టించాలి : టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





**కొత్తగూడెం, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి :** దేశంలో ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనీ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కేంద్ర ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. కొత్తగూడెం పౌరసమాజం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు పహిల్గమ్ ఘటనలో అమాయకులైన పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. దేశంలో అలజడి సృష్టించడానికి మతవిద్వేషాలు రగిలించడానికి ఉగ్రవాదులు చేసిన ఈ ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో ఫలించబోదని దేశంలో ప్రజలు అందరూ ఈ సంఘటనతో ఐక్యం అవుతున్నారన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు బలిగొంటున్న ఉగ్రవాదులను ఈ దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉగ్రవాదులు ప్రవేశించకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 370 ఆర్టికల్ కాశ్మీర్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని భారత్ ను విచ్ఛిన్నం చేయడానికి పక్క దేశాలు ఎన్నో కుట్రలు పన్నుతున్నాయని వీటి నుండి దేశాన్నికాపాడుకొని ప్రజలను సురక్షితంగా కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నిఘా వ్యవస్థ నిద్రావస్థలో ఉండకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రానిదే అని పేర్కొన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి వచ్చి మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదులను ఏరివేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను ఈ దేశం నుండి ప్రతి పౌరుడు తరిమికొట్టే విధంగా స్వీయ యుద్ధం చేయాలని ప్రకటించారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, జెవిఎస్ చౌదరి, పెద్దబాబు, సొసైటీ చైర్మన్ మండే వీరహనుమంత్ రావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్ రాంబాబు, కనకరాజు, కున్సోత్ కిషన్, మాజీ కౌన్సిలర్స్ వై శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, బాలిశెట్టి సుందర్ రాజ్, మసూద్, నాయకులు కృష్ణార్జునరావు, ఓబీసీ జయప్రకాశ్, బొబ్బల వెంకట్ యాదవ్, చందు, బాలపాసి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకము





**పాల్వంచ(రూరల్), ఏప్రిల్ 25,ప్రజా జ్యోతి :** పాల్వంచ మండలం,కేశవాపురం జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న కనకదుర్గ దేవసనము(పెద్దమ్మగుడి) నందు శుక్రవారంను పురస్కరించుకొని దేవస్థాన కార్య నిర్వహణాధికారి ఎస్.రజనీకుమారీ ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించబడినది.ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు,భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో భక్తులు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**టేకులపల్లి, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సులానగర్ వైద్యాధికారి డాక్టర్ కంచర్ల వెంకటేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బంది ముత్యాలంపాడు క్రాస్ రోడ్డు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రపంచంలో ఇప్పటికీ అధిక మరణాలు కేవలం చిన్న కీటకం అయిన దోమ కాటు ద్వారానే జరుగుతున్నాయని ప్రజారోగ్యానికి ప్రధాన శత్రువు దోమ అని మన ఇంటి పరిసరాలలో అనాఫిలిస్ క్యూలెక్స్ ఈడిస్ మాన్సోనియా అర్మిజరస్ రకం దోమలు పెరుగుతాయని ఇవి వ్యాధి ఉన్న వారిని కుట్టి ఆరోగ్య వంతులను కుట్టడం ద్వారా వ్యాధులను చాలా సులభంగా ఒకరి నుంచి మరొకరికి అంటిస్తాయని వారు తెలిపారు. దోమకాటు ద్వారా ప్రధానంగా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు, జికా వంటి వ్యాధులు వ్యాపిస్తాయని, వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స తీసుకునే బదులు వ్యాధులు వ్యాపించే విధానంపై అవగాహన కలిగి ఉండడం ముఖ్యం అనివారు తెలిపారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా ఉండడానికి ఇంటి పరిసరాలలో దోమలు పెరగడానికి అవకాశం ఉన్న నీటి నిల్వలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ ప్రతి శుక్రవారం మంగళవారం డ్రై డే కార్యక్రమాలు విధిగా నిర్వహించాలని అలాగే కూలర్లు, ఫ్రిడ్జ్ ల వెనుక ఉన్న నీటి తొట్లను వారానికి రెండుసార్లు శుభ్రం చేసుకోవాలని, నిల్వ నీటి కుంటల్లో ఆయిల్ బాల్స్ వేసుకోవాలని, డ్రైనేజీ కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా కాలువలను శుభ్రంగా ఉంచుకుని, మురికి నీరు ఆగకుండా సులభంగా ప్రవహించేటట్లు చూడాలని దోమతెరలు వాడాలనితెలిపారు. గృహంలోకి దోమలు ప్రవేశించకుండా కిటికీలకు డోర్లకు జాలీలు అమర్చుకోవాలని, నిండుగా బట్టలు ధరించాలని, దోమ నిరోధక రసాయనాలు వంటివి వాడడం వల్ల దోమ కాటుకు దూరంగా ఉండవచ్చని, మలేరియా లక్షణాలైనా తీవ్రమైన తలనొప్పి, చలి వణుకు తో కూడిన జ్వరం, జ్వరం తగ్గాక చెమటలు పెట్టడం తీవ్రమైన అలసట లక్షణాలు ఉంటే వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి వ్యాధి నిర్ధారణ చేసుకొని వెంటనే చికిత్స తీసుకోవాలని వైద్యాధికారి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ , ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, పబ్లిక్ హెల్త్ నర్స్ ఆఫీసర్ చంద్రకళ , సూపర్వైజర్లు కౌసల్య సింగ్, నాగుబండి వెంకటేశ్వర్లు , పోరండ్ల శ్రీనివాస్ , మిడ్ లేవెల్ హెల్త్ ప్రొవైడర్లు ధరణి, శైలజ, రుక్సానా , ఇంద్రజ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అశ్వారావుపేట సీఐగా పింగళి నాగరాజు



**అశ్వారావుపేట, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పింగళి నాగరాజు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసాంఘిక కార్యకలాపాలు చేపట్టే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, పేకాట, కోడి పందాలు వంటి వాటిని నిర్వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మతోన్మాద ఉగ్రవాదాన్ని ఖండించండి



**పాల్వంచ, ఏప్రిల్ 25,ప్రజా జ్యోతి:** ఉగ్రవాదులది దేశ సమైక్యతను దెబ్బతీసే కుట్ర. టెర్రరిస్టు మూలలను సమూలంగా నిర్మూలించాలి.ఉగ్రవాద అంతానికి సమైక్యంగా పోరాడుదాం.'జమ్ము-కాశ్మీర్' ముమ్మాటికీ భారత్లో అంతర్భాగమే.సీపీఐ జిల్లా కార్యదర్శి స్క్ సాబీర్ పాషా.సీపీఐ ఆధ్వర్యంలో పాల్వంచలో ఉగ్రదాడికి నిరసనగా ప్రదర్శన, మృతులకు ఘన నివాళులు.

# పహాల్కామ్ ఉగ్రదాడి హేయమైన చర్య

- అమాయకులను మతం పేరుతో చంపటం దుర్మార్గం
- జక్కుల రాంబాబు.. మాల మహానాడు కన్వీనర్



**అశ్వారావుపేట, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి:** జమ్మూ కాశ్మీర్ లోని పహల్కామ్ లో జరిగిన ఉగ్రదాడి హేయమైన చర్యని, అమాయకులను మతం పేరుతో చంపటం దుర్మార్గమని అటువంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని మాల మహానాడు కన్వీనర్ జక్కుల రాంబాబు అన్నారు. శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ అమాయక ప్రజలపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, మతం పేరుతో మారణ హోమం చేయడం క్షమించరాని నేరమన్నారు. ఇటువంటి చర్యలు మానవత్వానికే మచ్చ తెస్తాయని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు.

# వరకట్నం వేధింపులకు వివాహిత బలి

- టేకులపల్లిలో కేసు నమోదు



**టేకులపల్లి, ఏప్రిల్ 25,ప్రజాజ్యోతి :** వరక ట్నం వేధింపులకు వివాహిత బలి అయిన ఘటన గురువారం టేకులపల్లి మండలంలోని వెంకట్యాతండ గ్రామంలో చోటుచేసుకుంది. టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం బోడ శ్రీను తండ్రి పేరు బోడ వీరు ను ఆరు నెల క్రితం ప్రేమించుకొని పెళ్లి చేసుకున్నారు.వారిది ఒకే కులం కావడంతో పెద్దలు గొడవల నడుమ అంగీకరించి పెళ్లి చేశారు. ప్రస్తుతం బోడ దీపిక మూడు నెల గర్బవతి యువతనీ కట్నం కోసం మామ బోడా వీరు, బోడ చీలికి అత్త, బావ వెంకన్న , ఆడ బిడ్డలు సునీత, పారు వేధింపులకు గురిచేశారు. భర్త అయినా బోడా శ్రీను మజాలో 24వ తేది. 12 గంటల సమయంలో కలుపు మందు, ఎలకల మందు కలిపి తాగించాడు. శీను కూడా ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రి తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రెండు న్నర గంటలకు మరణించినట్లు వైద్యులు తెలిపారు. దీపిక తండ్రి ఇస్లావత్ వతమల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు టేకులపల్లి ఎస్ఐ తెలిపారు.

# తాత్కాలిక బస్టాండ్ ఏర్పాటు చేయాలి



**ఇల్లందు, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి :** వేసవి కాలం దృష్ట్యా ప్రయాణాలకు ఇల్లందు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తాత్కాలిక బస్ షెల్టర్, చలివేంద్రం ఏర్పాటు చేయాలని లేదంటే ఏదైనా గ్రీన్ మ్యాట్ ఏర్పాటు చేసి ఎండ తీవ్రతను తగ్గించాలని ఇల్లందు టిడిపి నియోజకవర్గ కన్వీనర్ ముద్రగడ వంశీ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దాదాపు 45 డిగ్రీల నుండి 50 డిగ్రీ ల ఎండ వేడిమి వల్ల ప్రయాణికులు రోడ్ల వెంబటి ఎండలో నిల్చుంటున్నారని, చిన్నపిల్లలు, మహిళలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పాత బస్టాండ్, జగదాంబ సెంటర్లలో తప్పనిసరిగా తాత్కాలిక బస్సు షెల్టర్లు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని ఇల్లందు కమిషనర్ ను కలిసి వినతిపత్రం అందజేశామని, ఇప్పటికైనా అధికారులు స్పందించాలని కోరారు.

# ఉగ్రవాదులది దుష్ట ఎజెండా

- దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి.. షేక్ వలీపాషా ముస్లిం సంఘం అధ్యక్షులు
- నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజ్ పాటించిన ముస్లిం సోదరులు





**అశ్వారావుపేట, ఏప్రిల్ 25, ప్రజాజ్యోతి:** జమ్మూ కాశ్మీర్ లోని పహాల్కామ్ లో హిందూ సోదరులపై దాడి చేసిన దుర్మార్గులైన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని, వారిది దుష్ట ఎజెండా అని ముస్లిం సంఘ అధ్యక్షులు షేక్ వలీ పాషా అన్నారు. ఉగ్రదాడిలో అమరులైన మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ,ఉగ్రవాదుల దుర్మార్గపు చర్యకు నిరసనగా ముస్లిం సోదరులు నల్ల బ్యాడ్జీలు ధరించి నమాజు పాటించారు. ఈ సందర్భంగా వలీపాషా మాట్లాడుతూ భారతదేశ ఉన్నతమైన విలువలపై నిలబడి ఉందని, జాతిసమైక్యత సౌభ్రాతృత్వమే దేశ ఆత్మ అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అనే పవిత్ర భావంతో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని ,దాన్ని దెబ్బకొట్టేందుకు కొందరు పిరికిపందలు ఇటువంటి దుర్మార్గపు చర్యలు చేస్తున్నారన్నారు. మతం పేరుతో దారుణాలు చేయటం మానవత్వానికి మచ్చని ప్రతి ఒక్కరూ ముక్త కంఠంతో ఖండించాలన్నారు. పలువురు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# రైతులకు సీజన్ వ్యవసాయంపై అవగాహన

- కృత్రిమ ఎరువులను వాడాలి
- భూమిని దున్నే పద్ధతి
- యాజమాన్య పద్ధతులను పాటించాలి
- ఇల్లందు డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి

**టేకులపల్లి, ఏప్రిల్ 25,ప్రజాజ్యోతి :** మండలంలోని వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ ఆధ్వర్యంలో రైతులకు వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇల్లందు డివిజన్ వ్యవసాయశాఖ అధికారి లాల్ చంద్ పాల్గొని మాట్లాడుతూ 2024-25 సంవత్సర వానాకాలం సీజన దాదాపుగా పూర్తి అయిపోయినది అని వారు తెలిపారు. రాబోయే వానాకాలం 2025-2026 సంవత్సర వ్యవసాయ సీజన్ కు రైతు సోదరులు సన్నద్ధం అవ్వాల్సిన అవసరం సమీపిస్తుందని తెలిపారు. భూమిలో సారవంతం పెంచుటకు, సేంద్రియ కర్బనం పెంచుటకు యాజమాన్య పద్ధతిలో పాటించాల్సిందని దానివల్ల రైతులకు అతి తక్కువ ఖర్చుతో దిగుబడి సాధించడానికి అవకాశం ఉందని వారు తెలిపారు. గతంలో మనం పండించిన పంటను భూమిలో కలయదున్నేలా చూడాలని, ఆ వ్యర్థ పదార్థాలు కుళ్ళి భూమి సారవంతముగా తయారవుతుందని, సేంద్రియ కర్బనం, నీటిని కలుపుకునే తత్వం గా మారుతుందని రైతులకు వారు తెలిపారు. భూమి భౌతిక,రసాయన స్థితి మారి దిగుబడికి దోహదపడుతుందని వారు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తర్వాత పుల్లలు ఏరుకోవాల్సి వస్తుందని రైతులు ముందుగానే పుల్లలను అవశేషాలను ఏరి పారేస్తూ, వాటిని కాల పెడతారు దానివల్ల భూమి యొక్క సారం తగ్గి అధిక రాదని వారు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో గతంలో వేసినటువంటి పంటను కాల్చకూడదని ఇల్లందు డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి తెలిపారు. వేసవికాలంలో భూమిని లోతుగా దున్నడంవలన చీడపీడల అవశేషాలు బయటపడి నాశనమవుతాయని అన్నారు. దానివల్ల మొక్కల యొక్క వేరు త్వరగా వృద్ధి చెందడానికి దోహద పడుతుందని తెలిపారు. చీడపీడల అవశేషాలు కుళ్ళిపోవడం వల్ల అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు. పంట అవశేషాలను కలయ పెట్టడానికి నూతన యంత్రాలు, రోటవేటర్, ఏరా డిస్కులు, మల్టీ క్రాఫ్ట్ రోటవేటర్ షెటర్, మల్చర్ వంటి అనేక యంత్రాలు మన రైతులకు అందుబాటులో ఉన్నాయి కాబట్టి వాటిని ఉపయోగించి అతి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు ఉండాలని రైతులకు




వారు తెలిపారు. తొలకరిలో మన భూమి యందు బాగా మాగినటువంటి పశువుల ఎరువు, గొర్రెల ఎరువు, నాడెప్ కంపోస్ట్, కోళ్ల ఎరువు, చెరువులో ఒండు మట్టి, ఫార్మా కంపోస్ట్ మొదలైన ఎరువులను వేసుకొని భూమి సారవంతం పెంచుకుంటే మొక్కల అధికంగా ఎదిగి ఆరోగ్యవంతంగా తయారై, మొక్కల రోద నిరోధిక శక్తి పెరిగి, అధిక దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. తొలకరిలో జీలుగు, పిల్లి పెసర, జనుము ఈ విత్తనాల గింజలు ప్రభుత్వం చే 60 శాతం సబ్సిడీతో రైతులకు అందుబాటులో ఉంటున్నాయి అని వారు తెలిపారు. ఈ పంట సాధ్యం కానీ యెడల పెసర, మినుము, అలసంద పంటలను వేసుకుంటే ఈ పంట యొక్క వీర్ల వ్యవస్థలలో రైజోబియం బ్యాక్టీరియా ఉండడం వలన వాతావరణంలో ఉన్నటు వంటి నత్రజనిని స్వీకరించి మొక్కలకు అందించడం జరుగుతుందని వారు తెలిపారు. రైతులందరూ కలిసికట్టుగా యాజమాన్య పద్ధతిలో వ్యవ సాయం చేస్తే లాభాల సాటి పొందు తారని రైతులకు అవగాహన కల్పించారు.

**భూమిని దున్నే పద్ధతి :**
వేసవి కాలంలో వ్యవసాయ క్షేత్రమును వాలుగా, అడ్డంగా, చేను చుట్టంతా దున్నాలని తెలిపారు. అలాగే కందకములు తవ్వడం, బోదేశాల పద్ధతి, ఎత్తయిన బెడ్డు పద్ధతి, రైతులు పాటి ఇచ్చినట్లయితే భూమి సారం, నీరు భూమిలోకి ఇంకి, భూగర్భ జలాలు పెరిగి పంట పెట్టుకో రాకుండా కాపాడుకుంటుందని వారు తెలిపారు.

**పత్తి పంటకు నల్లరేగడి సరైన నేల :**
రైతు సోదరులు పత్తి పంటను నల్లరేగడి భూముల్లో సాధారణంగా 90 సెంటీమీటర్×90 సెంటీమీటర్,90 సెంటీమీటర్×80 సెంటీమీటర్ ఎడంతో భూసారంతో పరిస్థితులకు అనుగుణంగా పంట సాగు చేస్తూ ఉన్న మన రైతులకు, తేలకపాటి భూములైన ఇసుకనెల,ఎర్ర చెక్కనేల పంట తక్కువ సారాంశం ఉన్న భూముల అధిక సాంద్రత పద్ధతి అనగా 80 సెంటీమీటర్లు× 20 సెంటీమీటర్లు ఇదంతా వేసుకోనీ విత్తనం మొలకెత్తిన 45వ రోజు నుంచి 65 రోజుల వ్యవధిలో మోపి క్లాట్ క్లోరైడ్ రెండుసార్లు పిచికారి చేసుకున్నట్లయి తే ఒక్కసారే పంట దిగుబడి వచ్చి రెండో పంట వేసుకోవడానికి అనుకూ లంగా ఉంటుం దని వారు తెలిపారు. మండలంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వచ్చి మండల అధికారి తో మీకున్నటువంటి సమస్యలను అడి గి తెలుసుకోవాలని వారు తెలిపారు.

# మేం తలచుకుంటే పాకిస్తాన్ రూపురేఖలు కూడ మిగలవు

- కొత్తగూడెం పౌర సమాజం ఆధ్వర్యంలో నిరసన దీక్ష
- పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా మిన్నంటిన నిరసనలు
- ఉగ్రవాదులకు కాంగ్రెస్ నేతల వార్నింగ్



**కొత్తగూడెం ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి** ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని, ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీ నేతలు అన్నారు. భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెం రైల్వే స్టేషన్ సెంటర్ లో కాశ్మీర్ లో పాక్ ప్రేరేపిత మత ఛాందస ఉగ్రవాదుల దాడిలో అశువులు బాసిన అమాయక పర్యాటకులకు కొత్తగూడెం పౌర సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్ష కార్యక్రమంలో పాల్గొని నివాళులార్పించి, పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పహిల్గమ్ ఘటనలో ఉగ్రవాదుల చేతిలో మృతి చెందిన కుటుంబాలకు శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, జెవిఎస్ చౌదరి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతూ ఈ దారుణానికి పాల్పడిన వారిని, కుట్ర పన్నిన వారిని బయటకు లాగి తగిన గుణపాఠం చెప్పాలని పహల్గాం ఉగ్ర దాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉన్న శక్తులను విడిచిపెట్టకూడదని, ఇలాంటి పిరికిపంద చర్యలకు పాల్పడే వారికి త్వరలో గట్టి సమాధానమిచ్చి ఉగ్రవాదాన్ని తుదముట్టించాలన్నారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని, భారత్ అతి పురాతన దేశమని, ఉగ్రవాదానికి భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. దేశ ప్రజలు ఈ సమయంలో ఉగ్రబాధిత కుటుంబాలకు సంఘీభావంగా అండగా నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. అత్యంత పాషవికంగా మతం ఏంటో అడిగి మరీ భారత ప్రజలను కాల్చి చంపడం హేయమైన చర్య అని అభివర్ణించారు. ముఖ్యంగా ఉగ్రవాదులు పర్యాటకుల వస్త్రాలు విప్పి వారు ఏ మతం వారు గుర్తించి మరి వేటాడి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే బోర్డు సభ్యులు వై శ్రీనివాస్ రెడ్డి, సుజాతనగర్ మండల అధ్యక్షులు చింతలపుడి శేఖర్, కెకె శ్రీనివాస్, పోస్టాఫీస్ వాసు, బాల పాసి, పూనెం శ్రీనివాస్, మైనారిటీ నాయకులు గౌస్ పాషా పాల్గొన్నారు.



# ప్రపంచ మలేరియా దినోత్సవం పురస్కరించుకొని అవగాహన ర్యాలీ

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 25, ప్రజా జ్యోతి :** అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ ప్రియాంక ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం అవగాహన ర్యాలీ నిర్వహించినారు. డాక్టర్ ప్రియాంక మాట్లాడుతూ.... ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు హెచ్ ఓ) ప్రతి సంవత్సరం ఏప్రిల్ 25న ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని నిర్వ హిస్తుంది. మలేరియాను నియంత్రించడానికి ,అంతిమంగా నిర్మూలించడానికి కొనసాగుతున్న ప్రయత్నాల గురించి అవగాహన పెంచడం దీని ముఖ్య ఉద్దేశ్యం. మలేరియాను అంతం చేయడం కేవలం ఆరోగ్యపరమైన ఆవశ్యకత మాత్రమే కాదు. ఇది ప్రతి దేశానికి మరింత సమానమైన, సురక్షితమైన, సంపన్నమైన భవి ష్యత్తులో పెట్టుబడి. మలేరియాను అంతం చేయడానికి మనకు జ్ఞానం, ప్రాణాలను రక్షించే సాధనాలు, లక్షిత నివారణ, పరీక్ష మరియు చికిత్స పద్ధతులు ఉన్నాయి. చరిత్ర పునరావృతం కాకుండా చూసుకోవాలి. 1960లలో మలేరియా తగ్గు ముఖం పట్టింది, కానీ ప్రపంచం ప్రయత్నాలను నిలిపివేయడంతో లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రతి ఒక్కరూ మలేరియా నిర్మూలన కోసం తమ వంతు కృషి చేయాలి.

**డబ్ల్యూహెచ్ఓ పిలుపు:** ప్రపంచ మలేరియా దినోత్సవం 2025 సందర్భంగా, డబ్ల్యు హెచ్ ఓ ప్రపంచ దేశాలు, వ్యక్తులు మలేరియా నిర్మూలన ప్రయత్నాలకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చింది. మలేరియాను అంతం చేయడానికి జరుగుతున్న పెద్ద ప్రయత్నంలో భాగస్వాములు కావాలి. రాజకీయ, ఆర్థిక నిబద్ధతను పెంచాలి. ఈ ర్యాలీలో డాక్టర్ ప్రియాంక, వైద్య సిబ్బంది పిహెచ్ఎన్ ఎస్తేరు రాణి, హెచ్ ఇ. జయ లక్షి , హెల్త్ సూపర్వైజర్ ప్రకాశరావు, నర్సింగ్ ఆఫీసర్ సంధ్యారాణి,ఎం ఎల్ హెచ్ పి హేమలత, హెల్త్ అసిస్టెంట్ రామదాసు, ల్యాబ్ టెక్నీషియన్, కళ్యాణ్ ఆరోగ్య కార్యకర్త ప్రేమలత, జ్యోతి, ఆశ కార్యకర్తలు విజయలక్ష్మి ,లలిత ,నజీమా పాల్గొన్నారు

